ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వనపర్తి

సోమవారం 28, ఆగస్టు 2017, పేజీలు 16



- అప్పుడే పాలమూరుకు న్యాయం
- ఇప్పుడు న్యాయం జరగకపోతే భవిష్యత్‌ అంధకారమే
- 'ఆంధ్రజ్యోతి'తో సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్

కృష్ణా జలాల కేటాయింపుల్లో పాలమూరుకు శతాబ్ధకాలంగా అన్యాయం జరిగిందని, స్వరాష్ట్రం సిద్ధించిన ఈసందర్భంలో కృష్ణాజలాల పునఃపంపిణీ చేపట్టి పాలమూరుకు న్యాయం చేయాలని ప్రముఖ సామాజికవేత్త, ప్రొఫెసర్ హరగోపాల్ అంటున్నారు. సాగునీరు, నిర్వాసితులకు న్యాయం వంటి డిమాండ్లతో ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం పూర్వపు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించే ధర్నాల్లో పాలమూరు ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు..

- మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

2

కృష్ణా జలాల పునఃపంపిణీ చేపట్టాలి

నదీజలాల హక్కుల కోసం నేడు ధర్నాలు

2

- 14 నియోజకవర్గ కేంద్రాల్లో పూర్తయిన ఏర్పాట్లు
- విజయవంతానికి ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల కార్యాచరణ





కోలాటాలతో స్వామిని ఊరేగిస్తున్న యోగా సెంటర్ మహిళలు

గణనాథ నమోనమః

- కొన్ని చోట్ల నిమజ్జనానికి తరలిన గణేషుడు
- కోలాటాలు...భజనలతో వీడ్కోలు

3

యుగపురుషుడు వాల్మీకి

- ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి
- నాగవరంలో వాల్మీకి విగ్రహావిష్కరణ

16



వాల్మీకి విగ్రహావిష్కరణలో పాల్గొన్న నిరంజన్‌రెడ్డి, చిన్నారెడ్డి

ముందస్తు రబీకి..

- సాగు పెంచేందుకు వ్యవసాయశాఖ సన్నాహాలు
- నెలముందుగానే అందుబాటులో సబ్సిడీ విత్తనాలు
- సబ్సిడీ శాతం పెంపు
- విత్తన పంపిణీలో నియంత్రణ ఎత్తివేత
- జిల్లాలో 30 పీఏసీఎస్ కేంద్రాల్లో పంపిణీ
- వేరుశనగ సాగుకు కేంద్రంగా మారనున్న వనపర్తి జిల్లా
- ఖరీఫ్ వర్షాభావమే ముందస్తు రబీకి వెళ్లడానికి కారణం
- కలెక్టర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ స్పందన

3


ముందస్తు రబీకి వ్యవసాయశాఖ ప్రణాళికలు రచిస్తోంది. ఖరీఫ్‌లో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు, సాధారణంగా రబీ చివరలో ఏర్పడే నీటి ఎద్దడిని అధిగమించడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. వేరుశనగా పంటకు మొదటి నుంచి వనపర్తి ఐకాన్‌గా ఉంటోంది. ఈ నేపథ్యంలో ముందస్తు రబీని ప్రోత్సహించి ఖరీఫ్ నష్టాన్ని పూడ్చడంతోపాటు వీలైనంత ఎక్కువ విస్తీర్ణంలో వేరుశనగ సాగు చేసి, అధిక దిగుబడులు సాధించాలని జిల్లా యంత్రాంగం ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సబ్సిడీని 7 శాతం పెంచడంతో పాటు నియంత్రణను ఎత్తివేసి, రైతు సాగుచేసే విస్తీర్ణాన్ని బట్టి ముందస్తుగా విత్తనాలను పంపిణీ చేయాలని ఆదేశించారు.

- ఆంధ్రజ్యోతి, వనపర్తి



అలంపూర్‌లోని టీఎస్ఎస్‌డీ గోదాంలో నిల్వ ఉంచిన వేరుశనగ విత్తనాలు





కృష్ణా జలాల
పునఃపంపిణీ చేపట్టాలి

- అప్పుడే పాలమూరుకు న్యాయం
- ఇప్పుడు న్యాయం జరగకపోతే భవిష్యత్ అంధకారమే
- 'ఆంధ్రజ్యోతి'తో సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్

పాలమూరుకు శతాబ్ధకాలంగా అన్యాయం

ఉమ్మడి పాలమూరు జిల్లాకు శతాబ్ధకాలంగా అన్యాయం జరిగిం ది. కృష్ణా నదీ జలాల్లో న్యాయమైన వాటా దక్కకపోవడంతో వనరులు లేక పేదలు, కూలీలు, గ్రామీణులు ఉపాధి కోసం వలసలు పోయారు. ఆకలిచావులు, వలస ప్రాంతాల్లో మరణాలు సంభవించాయి. వీటన్నింటినీ సరిదిద్దాలంటే కృష్ణా జలాల్లో పాలమూరుకు సహజమైన, న్యాయబద్ధమైన వాటా ఇవ్వాలి.

పాలమూరు నీటి సమస్యను దేశవ్యాప్తంగా ప్రచారం చేశాం

తెలంగాణ ఉద్యమ సమయంలో పాలమూరు నీటి సమస్యను కూడా దేశవ్యాప్తంగా ప్రచారం చేశాం. రాష్ట్రం వచ్చాక పాలమూరుకు న్యాయం జరుగుతుందని, నదీ జలాల కేటాయింపుల్లో మరీ వెనకబడిన జిల్లాకు ఎక్కువ నీటిని కేటాయిస్తారని, న్యాయబద్ధంగా నీటి పంపిణీ జరుగుతుందని ప్రజలంతా ఆశించారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఆలోచనతో ప్రజల్లో రేకెత్తిన ఆశలు

నీళ్లు పొందడం అసాధ్యమని అనుకుంటున్న సందర్భంలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం గురించి ఆలోచన జరగడంతో ప్రజల్లోనూ ఆశలు రేకెత్తాయి. తమకూ నీళ్లొస్తాయనే నమ్మకం పెరిగింది. స్వరాష్ట్రం వచ్చాక తప్పనిసరిగా నీటి పంపిణీ జరుగుతుందని విశ్వసించారు.

న్యాయంగా, ప్రమాణాల మేరకు నీటి పంపిణీ జరగడం లేదు

స్వరాష్ట్రం ఏర్పాటయ్యాక మూడేళ్ల అనుభవాలను పరిశీలిస్తే రాష్ట్రంలో నీటి పంపిణీ న్యాయబద్ధంగా, ప్రమాణాల మేరకు జరగడం లేదని అనిపిస్తోంది. వెనుకబాటుతనం, పేదరికం, వర్షపాతం, కరువు దృష్ట్యా నీటిని పంపిణీ చేయాల్సి ఉంది. వర్షాభావ ప్రాంతాలకు నదులు అందుబాటులో ఉన్నప్పుడు నది నీటిని అందించడమే తప్ప వేరే ప్రత్యామ్నాయం ఉండదు. ఈ ప్రమాణ లన్నింటినీ కనీసం పట్టించుకోకుండా ఇవాళ తెలంగాణ ప్రభుత్వం ఏకపక్షంగా నీళ్లను కేటాయిస్తోంది.

అడగాల్సిన అవసరం లేకుండానే నీళ్లిస్తే ఈ సమస్య వచ్చేది కాదు

తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రం వచ్చాక తప్పనిసరిగా న్యాయబద్ధంగా పాలమూరు జిల్లాకు నీటిని ఇస్తారనే విశ్వాసం ఉండేది. రాష్ట్రం వచ్చి మూడేళ్లయినా ఆసమస్యపై ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కల్పించలేకపోవ డం వల్లే ఇది మళ్లీ ఒక సమస్యగా ముందుకొచ్చింది. కృష్ణా జలాలను పునః పంపిణీ చేయాలనే డిమాండ్ న్యాయమైనది కాబట్టే దాన్ని సాధించుకు నేందుకు పాలమూరు ప్రజలు విశ్వాసంతో ముందుకెళుతున్నారు.

పాలమూరుకు ఇప్పుడు న్యాయం జరగకపోతే భవిష్యత్ అంధకారమే

స్వరాష్ట్రం సిద్ధించిన ఈ సందర్భంలో పాలమూరు ప్రజలకు నదీజలాల్లో న్యాయం జరగాల్సి ఉంది. ఈ సందర్భంలో న్యాయమైన వాటా దక్కకపోతే భవిష్యత్ అంధకారమవుతుంది. న్యాయమైన హక్కుని సాధించుకునేందుకు జిల్లాలోని ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, మేధావు లంతా కలిసి ఉద్యమించడం సంతోషకరం.

డిండికి నీటి తరలింపుపై చర్చను కొట్టేయడం సరికాదు

మహబూబ్‌నగర్ నుంచి డిండికి నీటిని తరలించే అంశంపై పాలమూరు ప్రజల నుంచి వస్తున్న అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. స్వయంగా అధికారపార్టీకి చెందిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలే దీనిపై పునరా లోచించాలని సీఎంకు లేఖ రాశారు. ఈ అంశంపై మేం ప్రజలను రెచ్చగొడు తున్నామని ప్రచారం చేయడం సమంజసం కాదు. డిండికి నీటిని తరలించే అంశంపై జరుగుతున్న చర్చ మరింత ఆరోగ్యకరంగా జరగాలి. వాస్తవాలను దగ్గరపెట్టుకొని, సాధ్యాసాధ్యాలపై చర్చ జరగాల్సి ఉంటే, ఆచర్చనే ప్రభుత్వం కొట్టివేయడం సరికాదు.

శ్రీశైలం కంటే ముందే పాలమూరుకు నీటిని తీసుకోవాలనే మా అభిప్రాయాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు

పాలమూరు ఎత్తిపోతల పథకానికి శ్రీశైలం నుంచి నీటిని తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే జూరాల నిండాక, జిల్లా నుంచి కిందకు వెళ్లే నీరే అంతదూరం వెళ్లాక తీసుకునే బదులు, ముందే తీసుకోవాలని మేం చెబుతున్నాం. దీన్ని ప్రభుత్వం తప్పుగా అర్థం చేసుకొంది.

ధర్నాలను విజయవంతం చేయాలి

కృష్ణా జలాల్లో పాలమూరుకు న్యాయమైన వాటా దక్కించుకునేందుకు సోమవారం నిర్వహించతలపెట్టిన అఖిలపక్ష ధర్నాలను విజయవంతం చేయాలి. గతానికి భిన్నంగా ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, ఉపాధ్యాయ, ఉద్యో గ సంఘాలు, ఇతర ప్రజాస్వామికవాదులు కలిసి రావడం ప్రశంసనీయం. నీటిలో హక్కు సాధించుకునేంత వరకు ఈ ఉద్యమం కొనసాగిద్దాం.

స్వయం ఉపాధి

- పాల వ్యాపారంలో రాణిస్తున్న మహిళలు
- పలువురికి ఆదర్శంగా నిలిచిన వైనం

వీపనగండ్ల: కూలీ పనులకు స్వస్తీ పలికి పాల వ్యాపారంలో రాణిస్తూ జీవనోపాధి పొందుతున్నారు మండల కేంద్రానికి చెందిన కొందరు మహిళలు. బర్రెలను మేపుతూ పాలను సేకరించి ఇంటింటికి తిరుగుతూ పాలు అమ్ముకొని డబ్బు సంపాదిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పాల వ్యాపారంలో వచ్చిన డబ్బులో బర్రెల సంఖ్యను పెంచుకుంటూ మరింత ఆదాయం పొందుతూ కుటుంబానికి చెదోడు వాదోడుగా నిలుస్తుంది గొల్ల బుడ్డమ్మ. కూలి పని కోసం రోజూ వెత్తుకోవడం కంటే బర్రెల పోషణే మేలంటోంది. రోజు వాటిని మేతకు తీసుకెళ్లి రావటం పాలు పితకడం.. ఇంటింటికి తిరిగి పాలు అమ్మటం వారి దినచర్యగా మార్చుకున్నట్టు చెబు తోంది. ఈమె స్వగ్రామం కాతురు గ్రామం. కూలీ పనుల నిమిత్తం వీపనగండ్లకు భర్త పుల్లన్నతో కలిసి వలస వచ్చింది. ఈ సమయంలో భర్త ఎక్కడకు వెళ్లాడో, ఎమయ్యాడో తెలియదు. తమ ఇద్దరు కుమారులను కూలీనాలీ చేస్తూ పెద్ద చేసింది. కొద్దికొద్దిగా డబ్బు పోగుచేసి 10 సంవత్సరాల క్రితం బర్రెను కొనుగోలు చేసింది. దాని పాలను అమ్ముతూ వచ్చిన డబ్బులతో తమ వ్యాపారం అభివృద్ధి చేసు కుంది. నేడు 17 బర్రెలకు యజమాని అయింది. రోజు ఉదయం, సాయంత్రం కలిపి 15లీటర్ల పాలు అమ్ముతుంది. చెన్నమ్మ అనే మరో మహిళకు తల్లిదండ్రులు ఒక బర్రెను ఇవ్వగా దాని పాలతో వచ్చిన డబ్బులతో 4 బర్రెలను కొనుగోలు చేసి పాలు అమ్ముతూ తమ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటుంది. మరికొందరు కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని బర్రెల పెంపకం చేపడుతున్నారు.



బర్రెలను మెపుతున్న బుడ్డమ్మ



బర్రెలకు మేత వేస్తున్న బుడ్డమ్మ

ప్రభుత్వం సహకరించాలి..



ప్రభుత్వం తమకు ఆర్థిక సాయం అందిస్తే పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసుకుంటాం. పాలకులు మాత్రం పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెబుతున్నా మాకు ఇంతవరకు ఎలాంటి సబ్సిడీ రుణాలు అందలేదు.

- చెన్నమ్మ

ఆర్థిక సహాయం చేయాలి



ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందిస్తే బర్రెలకు షెడ్ ఏర్పాటు చేసుకుంటా. గతంలో ఉన్న షెడ్ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రస్తుతం బర్రెలు ఎండ, వానలో బర్రెలు ఉంచాల్సి వస్తుంది. ఉన్నతాధికా రులు స్పందించి స్వయం ఉపాధిపై బతికే మాలాంటి వారిని ఆదుకుంటే మరింత అభివృద్ధి చెందుతాం. **- గొల్ల బుడ్డమ్మ**

కేజీబీవీ ఉపాధ్యాయుల
వేతనాలు పెంచాలి

రవీంద్రప్రసాద్, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

లీడర్ వాయిస్



వీపనగండ్ల: కస్తూర్బా స్కూల్ టీచర్లకు చారెడు జీతమిచ్చి బారెడు పని చేయించుకోవడం దారుణం. ప్రభుత్వం ఈ వెట్టిచాకిరీ విధానానికి స్వస్తి చెప్పి ప్రభుత్వ స్కూల్ టీచర్స్‌తో సమానంగా పని వేతనాలు ఇవ్వాలి. ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస వేతనాలు 9వ పీఆర్‌సీకి చెందినది. 10వ పీఆర్‌సీ అమలై రెండేళ్లు కావస్తున్నా ఇంత వరకు వేతనాల పెంపులో ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. కేజీబీవీలను 6, 7,8 తరగతులు కూడా బోధిస్తున్నారు. వీటిని రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహిస్తున్నందున అదనపు పనిభారం పడినా బాధ్యతగా పనిచేస్తున్నారు. కానీ వేతనం పెరగలేదు. గతంలో ఏప్రిల్, జూన్ మాసాలకు పూర్తిగా నెలజీతం ఇచ్చేవారు. బంగారు తెలంగాణలో పనిదినాలు లెక్కించి వేతనాలు ఇవ్వటం శోచనీయం. తక్కువ వేతనాలే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా క్యాజ్యువల్ సెలవులు, ప్రసూతీ సెలవులు, హెల్త్ కార్డులు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదు. కాలో, కడుపో నచ్చి సెలవులు పెడితే జీతానికి కోత పెడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా ఈ సర్కారు పెడచెవిన పెడుతోంది. ముఖ్యమంత్రి అందరిని పర్మినెంట్ చేస్తానని హామీని గాలికి వదిలేశాడు. తక్షణమే కేజీబీవీ ఉద్యోగుల జీతాలు పెంచాలి. సెలవులు.. హెల్త్ కార్డులు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలి.

నదీజలాల హక్కుల కోసం నేడు ధర్నాలు

14 నియోజకవర్గ కేంద్రాల్లో పూర్తయిన ఏర్పాట్లు

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి) కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం కోసం, పాలమూరు నుంచి డిండికి నీటి తరలింపుని అడుకోవడం కోసం పూర్వపు మహబూబ్‌నగర్ జిల్లాలో కొనసాగుతున్న జల ఉద్యమం వేడెక్కింది. కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ, తెలంగాణ ఇంటిపార్టీ, పాలమూరు అధ్యయనవేదిక, జిల్లా జేఏసీ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించే ధర్నాలకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయి. గతానికి భిన్నంగా పాలమూరుకు నదీ జలాల్లో న్యాయమైన వాటా దక్కించుకోవడమే ఏకైక లక్ష్యంతో సాగుతున్న ఈ ఉద్యమం ప్రజల్లో చర్చకు దారి తీస్తోంది. ధర్నాల అనంతరం మరింత బలంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయేందుకు కార్యాచరణ సిద్ధమవుతోంది.

ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే యోచన

సోమవారం నిర్వహించే ధర్నాలను విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు సిద్ధమయ్యాయి. ఈ మేరకు అన్ని స్థాయిల్లో ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డీకే అరుణ, చిన్నారెడ్డి, వంశీచంద్ రెడ్డి ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నాల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. జేఏసీ ఛైర్మన్ కోదండరామ్ నారాయణపేట, కొడంగల్‌లో జరిగే ధర్నాల్లో పాల్గొంటారని పాలమూరు అధ్యయన వేదిక పేర్కొంది. మహబూబ్‌నగర్‌లో ధర్నాను సామాజికవేత్త ప్రొఫెసర్ హరగోపాల్ ప్రారంభిస్తారని, అక్కడి నుంచి ఆయన జడ్చర్ల, కల్వకుర్తిల్లో చేపట్టే ధర్నాల్లోనూ మాట్లాడతారని తెలిపింది. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మహబూబ్‌నగర్‌తో పాటు 11 నియోజకవర్గాల్లో జరిగే ధర్నాలను పర్యవేక్షించనున్నారు. డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బక్కని నరసింహులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మల్లురవి, కొత్తకోట దయాకర్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, చిత్తరంజన్ దాస్, యడ్మకిష్టారెడ్డి, వంశీకృష్ణ, జేఏసీ జిల్లా ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి, దేవరకద్ర కాంగ్రెస్ ఇన్ చార్జి పవన్ కుమార్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి ఎన్ పీ వెంకటేష్ ధర్నాలు విజయవంతానికి ప్రణాళికలు రూపొందించుకున్నారు.

బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



సమావేశం అనంతరం జిల్లాల కన్వీనర్లతో ఎంపీ కవిత

వనపర్తి వ్యవసాయం: తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కన్వీనర్ చీర్లసత్యం వెల్లడించారు. శనివారం బతుకమ్మ వేడుకలపై హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి కమిటీతో సంస్థ వ్యవస్థాపకురాలు, ఎంపీ కవిత బతుకమ్మ పండుగపై చర్చించారని తెలిపారు. వచ్చే నెల 26న జరిగే బతుకమ్మ వేడుకలకు మహిళలను పెద్దసంఖ్యలో హైదరాబాద్‌కు తరలిరావాలని సూచించారని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెబ్బేరు: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా బీజేపీ అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మేం చేస్తున్నామని ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల బూత్ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులతో పార్టీ బలోపేతం గుర్చి చర్చించారు. కార్యక్రమంలో నాయకులు సబిరెడ్డివెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచు వేమారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృపాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముందస్తు రబీ

- సాగు పెంచేందుకు వ్యవసాయశాఖ సన్నాహాలు
- నెలముందుగానే అందుబాటులో సబ్సిడీ విత్తనాలు
- సబ్సిడీ శాతం పెంపు
- విత్తన పంపిణీలో నియంత్రణ ఎత్తివేత
- జిల్లాలో 30 పీఏసీఎస్ కేంద్రాల్లో పంపిణీ
- వేరుశనగకు మాగాణిగా మారనున్న వనపర్తి జిల్లా
- ఖరీఫ్ వర్షాభావమే ముందస్తు రబీకి వెళ్లడానికి కారణం
- కలెక్టర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ స్పందన



అలంపూర్‌లోని టీఎస్ఎస్‌డీ గోదాంలో నిల్వఉంచిన వేరుశనగ విత్తనాలు

(ఆంధ్రజ్యోతి, వనపర్తి): సాధారణంగా అక్టోబర్ మొదటివారం నుంచి రబీ సీజన్ ప్రారంభమవుతోంది. అయితే కొద్ది సంవత్సరాలుగా వాతావరణ పరిస్థితుల్లో మార్పు రావడం.. ఖరీఫ్ చివరలో వర్షాలు కురుస్తుండటంతో ముందస్తు రబీ అనివార్యమవుతోంది. జిల్లా వ్యాప్తంగా దాదాపు రైతులు ముందస్తు రబీ విధానంలోనే సాగు చేస్తుండగా వ్యవసాయశాఖ మాత్రం అక్టోబర్‌లోనే సబ్సిడీ విత్తనాలను అందజేసేది. దీంతో రైతులు ప్రైవేటుగా విత్తనాలను కొనుగోలు చేసి అప్పులపాలయ్యేవారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది కలెక్టర్ ప్రత్యేక చొరవతో రైతులకు అనుగుణంగా సెప్టెంబర్ మొదటివారం నుంచే విత్తనాలు అందజేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. అందుకు ప్రభుత్వం కూడా పచ్చజెండా ఊపింది. రైతులకు అవగాహన కల్పించి, అధిక దిగుబడులు సాధిస్తామని వ్యవసాయాధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వర్షాభావమూ ఓ కారణం...

ప్రతీఏటా ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో వరి పంట ఎక్కువగా సాగవుతోంది. సుమారు 61,435 ఎకరాల్లో ఖరీఫ్‌లో వరిసాగు చేయాల్సి ఉంది. అయితే జూన్, జూలై, ఆగస్టులో అనుకున్న వర్షపాతం నమోదు కాకపోవడంతో ఆయా ప్రాజెక్టుల కింద నీటి విడుదల కూడా కావడం లేదు. దీంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టిపెట్టలేక, వరి సాగుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నారు. రబీలోనైనా అనుకున్న విధంగా పంట సాగుచేద్దామనుకుంటే సాగు మొదట్లో నీరు సమృద్ధిగానే ఉంటున్నా పంట ఎదిగే సమయానికి నీరు అందకుండాపోతోంది. దీంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ ఏడాది కూడా వర్షపాతం అనుకున్నస్థాయిలో లేదు. జిల్లాలో మొత్తం 61,435 ఎకరాలు సాగుకావాల్సి ఉండగా ఇప్పటి వరకు 28,107 ఎకరాలు మాత్రమే సాగైంది. అంటే సాధారణంలో సగం కూడా సాగు కాలేదు. ఈ నేపథ్యంలో ముందస్తు రబీకి వెళ్తే నీరు సమృద్ధిగా ఉన్న సమయంలోనే పంటలు సాగై మంచి దిగుబడి వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

రబీ రైతుకు ప్రోత్సాహం..

జిల్లాలో ముందస్తు రబీకి సిద్ధమవుతున్న వ్యవసాయశాఖ అధికారులు అందుకు తగ్గట్లుగా రైతులకు ప్రోత్సాహం కలిగించే ఏర్పాట్లు చేశారు. ప్రతీఏటా రబీలో పంపిణీ చేసే వేరుశనగ విత్తనాలకు 33 శాతం మాత్రమే సబ్సిడీగా ఉండేది. అయితే ఈ ఏడాది నుంచి దాన్ని 40 శాతం సబ్సిడీ పెంచారు. రైతులు ఎంతసాగు చేసినా నియంత్రణ ప్రకారమే విత్తనాలను పంపిణీ చేసేది. కానీ జిల్లాలో వేరుశనగ సాగు ఎక్కువగా ఉండటం, కేవలం ఇక్కడ మాత్రమే అఫ్లోటాక్సిన్ అనే ఫంగస్ రాకుండా దిగుబడి వస్తుండటం వల్ల ఇక్కడి పంటకు దేశవ్యాప్త గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ ప్రత్యేక చొరవతో ముందస్తు రబీకి శ్రీకారం చుట్టారు. సబ్సిడీని 7శాతం పెంచడంతోపాటు నియంత్రణను ఎత్తివేసి, రైతుసాగుచేసే విస్తీర్ణాన్ని బట్టి విత్తనాలను పంపిణీ చేయనున్నారు.

జిల్లాలో 30 కేంద్రాల ఏర్పాటు...

ముందస్తు రబీకిగాను సెప్టెంబర్ 1 నుంచి ఎంపిక చేసిన 30 కేంద్రాల్లో జిల్లా సహకారశాఖ ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది జిల్లాలో మొక్కజొన్న సాధారణం కంటే 30 శాతం తక్కువగా, ఆముదాలు వాస్తవం కంటే 50 శాతం తక్కువగా నమోదైంది. ఆ స్థానంలో వేరుశనగ, శనగ పంటలను ప్రోత్సహించాలని నిర్ణయించారు జిల్లాకు మొత్తం 44,250 క్వింటాళ్ల వేరుశనగ, 31,00 క్వింటాళ్ల శనగ, వరి 11,750 క్వింటాళ్ల విత్తనాలను రబీకి ప్రభుత్వం కేటాయించింది. ఇందులో వేరుశనగ క్వింటాల్‌కు బహిరంగ మార్కెట్‌లో రూ.7,600కాగా, సబ్సిడీ 40 శాతం అంటే రూ.3,040 తీసివేయగా రైతువాటా కింద రూ.4,560 చెల్లించాల్సి ఉంటుంది. శనగ విషయానికి వస్తే బహిరంగ మార్కెట్‌లో రూ.8,680 ఉండగా 33 శాతం సబ్సిడీ అంటే రూ. 2,865 పోను రైతు వాటా కింద రూ.5,815 చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం ఆన్‌లైన్ ద్వారా విత్తన పంపిణీ ప్రక్రియ సాగనుంది. ఒక్కో రైతు ఎకరా సాగుకుగాను వేరుశనగ 90 కిలోలు, శనగలు 25కిలోలు పంపిణీ చేస్తారు. విత్తనాలు కావాలనుకునే రైతులు సంబంధిత సెంటర్‌లకు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, వీఆర్ఓ ద్వారా జారీ చేసిన విత్తనాలు సాగుచేసే విస్తీర్ణం సర్టిఫికెట్‌ను అందజేయాలి. అయితే సబ్సిడీ విత్తనాలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలుంటాయని అధికారులు పేర్కొంటున్నారు.

రైతులకు ఎంతో మేలు



ముందస్తు రబీ వల్ల రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. రబీ చివరిలో నీటి ఎద్దడి ఏర్పడటం ఇకపై ఉండదు. జనవరిలోపే పంట చేతికి వస్తుంది. అలాగే రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువు లు కలెక్టర్ చొరవతో ముందస్తుగానే అందు బాటులో ఉంచుతున్నాం. జిల్లాలో 30 సెంటర్లలో సీడ్ పంపిణీ జరుగుతోంది. విత్తనాలు పక్కదారి పడితే తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం.

- సుజాత, జిల్లా వ్యవసాయాధికారి

పూజలందుకుంటున్న ఏక దంతుడు



ఐజయ్య కాలనీ ఏర్పాటు చేసిన వినాయకుడు



రామాలయం దగ్గర ప్రతిష్ఠించిన గణపతి..

వనపర్తి: జిల్లాలోని అన్ని మండలాలలో చవితి నాడు కొలువు తీరిన ఏకదంతుడు ఘనంగా పూజలు అందుకుంటున్నాడు. వనపర్తి పట్టణంలో దాదాపు 175 చోట్ల లంబోదరుడిని ప్రతిష్ఠించారు. మండపాల్లో ఆదివారం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందచేశారు. ఇక పలుచోట్ల మూడవరోజే విఘ్నేశ్వరున్ని నిమజ్జనానికి తరలించారు. వనపర్తి పోచిగుట్టలో ప్రతిష్ఠించిన గణపతిని సాయంత్రం నిమజ్జనానికి తరలించారు. యోగా సెంటర్ మహిళలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి కోలాటాలు, భజనలు, భక్తి గీతాలాపనలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పట్టణ సమీపంలోని రాజనగరం అమ్మ చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

రోడ్డుపై దిగపడిన ఆర్టీసీ బస్సు

చిన్నంబావి: మండల పరిధిలోని పెద్దదగడ గ్రామ పరిధిలోని బెక్కెం గూడెం రోడ్డులోని కాశిరెడ్డి వాగు దగ్గర కొల్లాపూర్ ఆర్టీసీ డిపోకు చెందిన ఏపీ 07 జడ్ 0019 నంబర్‌గల బస్సు ప్రధాన రోడ్డుపై దిగపడింది. వివరాల మేరకు చిన్నంబావి నుంచి గూడెం బెక్కెం మీదుగా పెబ్బేరు బయలు దేరిన బస్సు మార్గం మధ్యలో చిన్నంబావికి రెండు కిలోమీటర్ల దూరంలో కాశిరెడ్డివాగుపై ఉన్న కల్వర్టు దగ్గర బస్సు చక్రాలు మట్టి రోడ్డుపై కదలకుండా దిగబడింది. పక్కలో ఉన్న వాగులోకి బస్సు పోకుండా డ్రైవర్ కురుమయ్య అదుపు చేసి ప్రయాణికులను కాపాడారు.

సాగు, తాగునీరుపై ఎమ్మెల్యే రాద్ధాంతం చేయడం తగదు

పెబ్బేరు: జిల్లాలో సాగు, తాగునీరుపై ఎమ్మెల్యే చిన్నారెడ్డి రాద్ధాంతం చేయడం తగదని పెబ్బేరు ఎంపీపీ పద్మావతి, జడ్పీటీసీ ప్రకాష్, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు హరిశంకర్‌నాయుడులు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుంటే చిన్నారెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసమే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని వారు పేర్కొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సంచారజాతులకు న్యాయం

- బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్



ఆంజనేయులుగౌడ్‌కు తోలు బొమ్మలను అందిస్తున్న వివిధ సంచారజాతుల వారు

గద్వాలటౌన్: పుట్టుకతోనే కళానైపుణ్యం సొంతం చేసుకున్న సంచార జాతులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు డాక్టర్ ఆంజనేయులుగౌడ్ హామీ ఇచ్చారు. సంచార జాతుల విముక్త దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి భవనం వద్ద సంచారజాతుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో 11కోట్ల మంది జనాభా ఉన్న సంచారజాతులకు తగిన న్యాయం జరిగేలా బాలకృష్ణ సిద్ధంరేణు కమిషన్ చేసిన సిఫార్సులు ఏళ్లు గడుస్తున్నా అమలుకాకపోవడం సంచారజాతులకు శాపంగా మారిందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో రాష్ట్రంలో 3.20వేల మంది గుడిసెల్లో నివసిస్తున్నారని, 9లక్షల కుటుంబాలకు కనీసం భూమి లేదని తేలిన నేపథ్యంలో వారి అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి తక్షణ స్పందన చూపారన్నారు. కనీసం గుర్తింపు కూడా లేని కులాలకు న్యాయం జరిగేలా, ఆయా కులాలు గురించి అధ్యయనం చేసేందుకు బీసీ కమిషన్‌కు ఆయన ఆదేశాలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 20కులాలు ఏ జాబితాలో లేవని, వారంతా సంచార జాతుల వారేనని పేర్కొన్నారు. బ్రాహ్మణిజాన్ని, ఆధిపత్య ధోరణిలను ప్రశ్నించిన శైవమతం ప్రచారాన్ని నిర్వహించే సంచార జాతులు, చరిత్రను వర్తమానానికి అందించే నిజమైన కళాకారులన్నారు. సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటనారాయణ మాట్లాడుతూ సంచార జాతుల వారికి 200సంవత్సరాలుగా అన్యాయం జరుగుతోందన్నారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గోపాల్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, పొన్నాల కుమార్, ఇన్‌చార్జి చెన్నయ్య, డాక్టర్ కళాదాసరి రంగ, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధసంచార జాతుల వారు తమ స్థితిగతులను వివరిస్తూ ప్రభుత్వపరంగా సహాయం అందజేయాలని, కుల జాబితాల్లో చోటు కల్పించాలని బీసీ కమిషన్‌సభ్యుడు ఆంజనేయులుగౌడ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

'పేద రెడ్ల సంక్షేమానికి కృషి చేస్తాం'



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

వెల్దండ : సమాజ సేవలో పాలమూరు రెడ్డి సేవాసమితికి ప్రత్యేక స్థానం ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు అన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో పాలమూరు రెడ్డిసేవా సమితి నియోజకవర్గస్థాయి సమావేశం తాలూకా అధ్యక్షుడు తలసాని లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరగ్గా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది రెడ్డి కులస్థులు ఆర్థికంగా లేని పరిస్థితుల్లో బాధలను తమలోనే దిగమింగుకుని బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డి కులస్తులకు కల్యాణలక్ష్మి పథకం వర్తింపజేసేందుకు ప్రభుత్వం ఈబీసీ సర్టిఫికెట్లు ఇవ్వకూడదని మెలిక పెట్టిందని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై చర్చించి సానుకూలంగా జీవో వచ్చేలా కృషిచేస్తామని పేర్కొన్నారు. వెయ్యి కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తిలో నిర్మించే రెడ్డిసేవాసమితి కమ్యూనిటీ భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఇతర దేశాల్లో స్థిరపడ్డ వారు పేదరెడ్డి కులస్తులను ఆదుకోవాలని కోరారు. రెడ్డి కులస్తులకు కల్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేస్తోందన్నారు. ప్రతి రెడ్డి కుటుంబానికి అండగా ఉంటానని నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డిని సమితి సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ విజితారెడ్డి, ఎంపీపీ రామేశ్వరమ్మ, జిల్లా, తాలూకా నాయకులు సత్యనారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, పావనిరెడ్డి, వసంతరెడ్డి, బండెల రాంచంద్రారెడ్డి, డాక్టర్ హరికాంత్, శ్రీలత, మాధవరెడ్డి, ఎమ్మె ల్యే సతీమణి అశ్లేషారెడ్డి, ఇంద్రసేనారెడ్డి తదితరులున్నారు .

రెండు తలల దూడ జననం

కొత్తకోట: ఓ గేదెకు రెండు తలల దూడ పుట్టిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాల గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రైతు సత్యారెడ్డి గేదెకు రెండు తలల దూడ పుట్టిందన్న విషయం గ్రామస్థులకు తెలియడంతో గుంపులుగా వచ్చి చూశారు. కొంతసేపటి తర్వాత దూడ మృతి చెందింది. జన్యులోపం కారణంగా రెండు తలల దూడ జన్మించిందని పశువుల డాక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు.



రెండు తలల దూడ కళేబరం

చవితి వేడుకల్లో ప్రమాదం

- మండపం వద్ద విద్యుదాఘాతంతో ఆరుగురికి గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడిన రాఘవ

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ :వినాయక చవితి వేడుకల్లో ప్రమాదం చోటు చేసుకున్నది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని తూడుకుర్తిలో గణేష్ మండపంలో విద్యుదాఘాతానికి గురై ఆరుగురు విద్యార్థులు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్‌కు తరలించారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణేష్ మండపంవద్ద ఇనుప స్తంభానికి గ్రీస్ రుద్ది (జారుడు స్తంభం) ఆట నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో పొడవైన ఇనుప స్తంభాన్ని భూమిలో పాతుతుండగా పొరపాటున 11కేవీ వైర్లకు తగిలింది. దీంతో స్తంభాన్ని ఎత్తుతున్నవారంతా విద్యుదాఘాతానికి గురై పడిపోయారు. గ్రామస్థులు 108లో వారిని జిల్లా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన రాఘవ పరిస్థితి విషమంగా ఉండడంతో అతన్ని మహబూబ్‌నగర్‌కు తరలించారు. గాయపడిన సిద్ధు, శివకుమార్, రాజ్‌కుమార్, కురుమూర్తి, రవిలకు నాగర్‌కర్నూల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

రేపటి నుంచి ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్

- అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

నాగర్‌కర్నూల్ టౌన్: ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ప్రారంభమవుతాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 100, 800 మీటర్లు పరుగు, లాంగ్‌జంప్, షాట్‌పుట్ నాలుగు విభాగాల్లో అండర్-14, 16, 18 స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడారులకు భోజన వసతి ఉంటుందని మంగళవారం ఉదయం 8గంటలకు మైదానానికి చేరుకొని నిర్వాహకులకు రిపోర్టు చేయాలని సూచించారు. గెలుపొందిన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి దుర్గం కృష్ణప్రసాద్‌గౌడ్, డీఈఓ కార్యాలయ ఈఓ శ్రీధర్, లింగాల ఎంపీపీ మంజుల పాల్గొన్నారు.

మంగళవారం నాటి పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు విధులు నిర్వహించాలని డీఈఓ జనార్దన్‌రావు ఆదేశానుసారం వారు సోమవారం ఉదయం 9గంటలకు పైకా భవనం నందు రిపోర్టు చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి దుర్గం ప్రసాద్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

బస్సు ఢీ: 9 గొర్రెల మృతి

మానవపాడు : జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం బోరవెల్లి స్టేజి సమీపంలో రోడ్డు పక్కన మేస్తున్న గొర్రెలపైకి బస్సు దూసుకెళ్లడంతో 9 గొర్రెలు మృతి చెందాయి. బాధితులు, స్థానికుల కథనం మేరకు మానవపాడుకు చెందిన శ్రీనివాసులు, రాముడులకు ప్రభుత్వ సబ్సిడీ కింద గొర్రెలు వచ్చాయి. మేపు కెళ్లి జాతీయ రహదారి వెంట వస్తుండగా కర్నూలు నుంచి గద్వాల వైపు వెళ్తున్న బస్సు అతి వేగంగా గొర్రెలపైకి దూసుకెళ్లింది. దీంతో 9 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో 10 గొర్రెలు గాయపడినట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.



గొర్రెల కళేబరాలు



వెంకటేశ్వర : లై

పెబ్బేరులో కూరగాయల ధరలు



కిలోకు.. రూ.లలో..

టమాట	50	ఉల్లిగడ్డ	15
కాకరకాయ	20	బెండకాయ	20
ఆలుగడ్డ	20	క్యాబేజీ	20
క్యారెట్	30	దొండకాయ	20
బీట్‌రూట్	30	బీరకాయ	20
చెవులకాయ	20	బీన్స్	30
వంకాయ	20	చిక్కుడుకాయ-	40
పచ్చిమిర్చి	40		

పెబ్బేర్ మండల సమాచారం

తహసీల్దార్	- 9000101524
ఎంపీడీవో	- 8008901097
ఎంఈవో	- 9494307326
వ్యవసాయాధికారి	- 7288894329
పీఆర్‌ఏఈ	- 9440395245
ఏపీఎం	- 8790990705
ఎస్సై	- 9440795729
విద్యుత్ ఏఈ	- 9440813500
పశువైద్యాధికారి	- 7702771478
ఈజీఎస్ పీవో	- 7095504747
ఇఓఅర్‌డి	- 8464956562
సబ్‌స్టేషన్ల నెంబర్లు....	
ట్రాన్స్‌కో ఏఈ	- 9440813500
పెబ్బేరుసబ్‌స్టేషన్	- 7382605884
శ్రీరంగాపురం	- 7382605886
అయ్యవారిపల్లి	- 9542762369
సూగూరు	- 9542820396

ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

పెబ్బేరు రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని పెబ్బేరు జడ్పీటీసీ కేశపాగప్రకాష్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో శ్రీరామాలయం ఆవరణలో జనహిత ఏకోపాధ్యాయ అభియాన్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య మాతాజీ శిక్షణ శిబిరం రెండు రోజుల పాటు నిర్వహించారు. ముంగిపు సమావేశంలో జడ్పీటీసీ ప్రకాష్ మాట్లాడారు. జనహిత కార్యక్రమం ద్వారా గ్రామీణ సంస్కారం, దైవభక్తి, దేశభక్తి, పథకాలపై రైతులకు సేంద్రీయ ఎరువులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 9 మండలాల నుంచి 70 మంది కార్యకర్తలకు రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చినట్లు పాలమూర్ అంచల్ అధ్యాయన్ ప్రముఖ్ కే. సుధాకర్, మండల బీజేపీ నాయకులు పరశురాం, మండల జనహిత ఇన్‌చార్జి జయమ్మ, ఉసేన్, గ్రామస్తులు వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, తిరుపతి, తిరుమల దేవస్థాన సేవకులు సితారవెంకటేశ్వర్లు, దనుంజయశెట్టి తదితరులు ఉన్నారు.

29న 5కే రన్ పోటీలు

పెబ్బేరు: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 29న పెబ్బేరు మండల కేంద్రంలో కేఎల్‌ఆర్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో 5 కే రన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు కృష్ణకుమార్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సుభాష్‌చౌరస్తా నుంచి ప్రారంభమయ్యే 5 - కే రన్ పోటీలలో పాల్గొనే వారు క్రీడా దుస్తులు ధరించి ముందుగా పేరును నమోదు చేసుకోవాలని, పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 3వేల నగదు, రెండవ బహుమతి రూ. 2వేలు, మూడవ బహుమతి రూ. వెయ్యిలతో నగదుతో పాటు షీల్డ్‌ను అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన

పాన్‌గల్: మండల పరిధిలోని శాఖాపూర్ తండాలో ఆదివారం శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో బాలల సంఘం సభ్యులకు, విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌వీకే మండల సమన్వయకర్త కాశయ్య మాట్లాడుతూ మన విలువలు, కుటుంబసభ్యులతో సంబంధాలు, పిల్లల వయస్సులో కలిగే మార్పులు, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాలల సంఘం సభ్యులు తారక, రాజేష్‌నాయక్, ప్రమీళ ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణ పరిశీలన

పాన్‌గల్: మండల పరిధిలోని దొండాయపల్లి గ్రామంలో మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలను ఆదివారం సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ జనార్ధన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్‌లు పరిశీలించారు. వందశాతం లక్ష్యం పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడిగా ధనుంజయరెడ్డి

పాన్‌గల్: మండల పరిధిలోని చిక్కేపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి రెడ్డి జాగృతి పాలమూరు జిల్లా అధ్యక్షుడు వేముల హరీష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా ధనుంజయరెడ్డిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధనుంజయరెడ్డి మాట్లాడారు.మండలంలోని రెడ్డి కులస్తులు, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణనాథుడికి పూజలు

పాన్‌గల్: మండల పరిధిలోని కేతేపల్లి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు విజయ్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు రాంబాబుశెట్టి, వీరప్రతాప్‌శెట్టి, ఆర్యవైశ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేయాలి

పెబ్బేరు: వినాయక నిమజ్జనాన్ని అత్యంత భక్తిశ్రద్దల మధ్య జరుపుకోవాలని కొత్తకోట సీఐ సోమ్‌నారాయణసింగ్ అన్నారు. ఆదివారం పెబ్బేరు పోలీసు స్టేషన్‌లో వినాయక మండపాల నిర్వహకులతో సమావేశమయ్యారు. నిమజ్జనం సమయంలో మద్యం సేవించి ఇతరత్ర ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు చేస్తే కేసులు నమోదు చేస్తామని భక్తి శ్రద్దలతో కోలాటం, భజనలతో నిమజ్జనం చేయాలని సూచించారు. ఆయా మండపాల నిర్వహకులదే బాధ్యత అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఓడి రమేష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా వికలాంగుల సమాఖ్య భవనం

వీపనగండ్ల: మండల కేంద్రంలోని వికలాంగుల సమాఖ్య భవనం అసంపూర్తిగా ఉంది. భవనం లేక వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారు. 10 ఏండ్ల కిందట 1200 మందితో వికలాంగుల సంఘం ఏర్పాటు చేసుకొన్నారు. వికలాంగుల సమస్యలపై సమావేశాలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తున్నారు. సొంత భవనం లేకపోవడంతో యాదవ సంఘం కార్యాలయం మహిళ సంఘం భవనంలో సమావేశాలు నిర్వహించుకునేవారు. వికలాంగులకు సొంత భవనం నిర్మించేందుకు 2013లో బీఆర్‌జీఎఫ్ నిధులలో రూ.2లక్షల 80వేలు మంజూరయ్యాయి. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పిల్లర్లు వేసి కప్పువేసి లక్ష 90వేల బిల్లు తీసుకున్నాడు. మిగిలిన డబ్బులు భవనం పూర్తి చేసేందుకు సరిపోవని పనులను నిలిపివేశారు. నాలుగు సంవత్సరాలు వికలాంగుల సమాఖ్య భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. నిధులు కేటాయించి భవనం పూర్తి చేయించాలని అధికారులను , ప్రజాప్రతినిధులు కోరిన ఫలితం లేకపోయిందని వికలాంగులు వాపోతున్నారు. సొంత భవనం లేకపోవడం, సమావేశాలు నిర్వహించే స్థలంలో వసతులు లేకపోవడంతో వికలాంగులకు ఇబ్బందులు తప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవనం పూర్తి చేయించాలని, వికలాంగుల సంక్షేమం కోసం మంత్రి కృష్ణారావు కృషి చేయాలని కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న వికలాంగుల సమాఖ్య భవనం

నిధులు కేటాయించాలి



అసంపూర్తిగా ఉన్న వికలాంగుల సంఘం భవనం నిర్మించి నిధులు మంజూరు చేయాలి. భవనం లేక సమావేశాలు నిర్వహించటం ఇబ్బందిగా ఉంది. మంత్రి, కలెక్టర్ నిధులు కేటాయించి భవనం నిర్మాణం పూర్తి చేయాలి.

\- మీసాల మోహన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు

నిర్వాసితులకు న్యాయం చేయాలి

● టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌నాయుడు

చిన్నంబావి: ఉమ్మడి జిల్లాలో శ్రీశైలం నిర్వాసితులు, వివిధ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం సరైన పరిహారం, భూములు ఇవ్వాలని టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత 40 ఏండ్లుగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో నిర్వాసితులను పట్టించుకోకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. భూములు, ఇళ్లు కోల్పోయిన రైతులకు సరైన పరిహారం ఇవ్వకుండా నేడు తెలంగాణలో నిర్వాసితులకు న్యాయం జరగడం లేదన్నారు. శ్రీశైలం నిర్వాసితులకు జీవో నెం. 98, 68లలో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి తెలంగాణ ఏర్పాటు కాగానే వారి సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. గతంలో గతంలో టీడీపీ ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని నేడు టీఆర్‌ఎస్ పార్టీ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. నేడు జరిగే అఖిల పక్షాల ఆందోళనలో అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి అస్మద్దీన్, అధికార ప్రతినిధి మోహన్ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు సుధాకర్, నరసింహ్మారెడ్డి, సంపత్‌కుమార్, సత్యారెడ్డి, రమేష్‌సింగ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు శ్రీను హత్యకేసులో దుండగులను కఠినంగా శిక్షించాలి

పాన్‌గల్: పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన జర్నలిస్టు ఆరుకోల్ల శ్రీనివాస్‌ను దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని టీయూడబ్ల్యుజే(ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు సత్తూరి రాఘవేందర్‌గౌడ్, కార్యదర్శి రమేష్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అనునిత్యం ప్రజా సమస్యలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ వార్త ప్రచురణ కోసం ఎల్లప్పుడు పని చేస్తున్న జర్నలిస్టులపై గత కొంతకాలంగా దాడులు కొనసాగుతున్నాయన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా హత్య కేసులో నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం రూ. 20 లక్షల ఆర్థిక సహాయంతో పాటు భార్యకు పింఛన్ సౌకర్యం, పిల్లలకు ఉచిత విద్యను అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీయూడబ్ల్యుజే నాయకులు నయూంఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, కాశీనాథ్, రాములు పాల్గొన్నారు.

మహాధర్నాను విజయవంతం చేయండి

పాన్‌గల్: ఉమ్మడి పాలమూరు జిల్లాకు రావాల్సిన కృష్ణా జలాలను పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పేరుతో డిండి ద్వారా నల్గొండ జిల్లాకు తరలించుకుపోతుంటే దానికి జిల్లా మంత్రులుగా బాధ్యతల్లో ఉన్న జూపల్లి కృష్ణారావు, లక్ష్మారెడ్డిలు వత్తాసు పలకడం ఉమ్మడి జిల్లా ప్రజల దురదృష్టకరమని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యురాలు కళావతమ్మ, మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. ఆదివారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. సాగునీటి వాటాను కాపాడుకొనేందుకు అఖిల పక్షం ఆధ్వర్యంలో నేడు వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహాధర్నాకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు లక్ష్మినారాయణ, చిన్ననాయరాయణ, బాలస్వామి ఉన్నారు.

ఇంటర్వ్యూ

రెవెన్యూ సర్వేపై ప్రత్యేక శ్రద్ధ

● భాస్కర్, వీఆర్‌వో శ్రీరంగాపురం



శ్రీరంగాపురం: శ్రీరంగాపురం గ్రామంలో ఇంటింటి సర్వేపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు గ్రామ వీఆర్‌వో భాస్కర్ ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

సాదాబైనామాలు ఎంత వరకు వచ్చాయి..?

వీఆర్‌వో: కలెక్టర్ ఆదేశంలో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామాలను పూర్తి చేశాం.

నాగరాల, రంగసముద్రం వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్నారా..?

వీఆర్‌వో: అక్రమ ఇసుక రవాణా జరగడంలేదు. ఎవరైన ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేయిస్తాం.

ప్రజలకు మీరు అందుబాటులో ఉంటున్నారా..?

వీఆర్‌వో: పనిదినాలలో ప్రజలకు అందుబాటు ఉండి రెవిన్యూ సమస్యలు పరిష్కరిస్తున్నాం.

నిర్వాసితులకు న్యాయం చేద్దాం

● కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్





కొత్తకోట సమావేశంలో మాట్లాడుతున్న శంకర్ ప్రసాద్, ఆత్మకూర్‌లో..

కొత్తకోట: ఉమ్మడి జిల్లాకు సాగునీరు, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్ ప్రసాద్ అన్నారు. ఆదివారం కొత్తకోట మాజీ జడ్పీటీసీ సభ్యుడు విశ్వేశ్వర్ స్వగృహంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును రెండు భాగాలుగా విభజించి జూరాల నుంచి ఫేజ్ 1, శ్రీశైలం నుంచి చేపట్టిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ఫేజ్ 2గా చేపట్టాలని డిమాండ్ చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నీటిపారుదల ఇంజనీర్లు చెప్పిన ప్రాజెక్టులు సాధించాలని అప్పటి ప్రభుత్వాలపై యుద్ధం చేసిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నేడు తన ఇష్టం వచ్చినట్లుగా ప్రాజెక్టులను చేపడుతూ రైతులను నిర్వాసితులుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అర చేతిలో వైకుంఠం చూయిస్తున్న సంగతిని ప్రజలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల నిర్వాసితులకు ఒక న్యాయం ఇతర నియోజకవర్గాల వారికి అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. పాలమూరు ఉమ్మడి జిల్లాకు కృష్ణ నీటి లెక్క తెల్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీజే. బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమా మహేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచు బోయోజ్, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, పెంటన్న యాదవ్, సాయులు యాదవ్, చిట్టిల రవిందర్ రెడ్డి, వార్డు మెంబర్ రవిందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బాలరాం, సలీం తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్‌లో....

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్ కోరారు. ఆదివారం ఆత్మకూర్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జలవాటా కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గ కేంద్రంలో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతన్న, సర్పంచు మొగిలిగంగాధర్‌గౌడ్, రహమతుల్లా, షబ్బీర్, గణేష్, శ్రీనివాసులు, గంగ తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో...

వనపర్తి జిల్లా కేంద్రంలో శంకరప్రసాద్ మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో అధికంగా నష్టపోయింది పాలమూరు జిల్లా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, తెలంగాణ ద్రోహులుగా పాలమూరు -రంగారెడ్డి ద్వారా నల్లగొండ డిండికి నీళ్లను తరలించే కుట్రచేస్తున్నారని మండిపడ్డారు. నీటి హక్కుల కోసం నీటి కోసం పోరాటం తప్పదని పార్టీలకు అతీతంగా తరలిరావాలని పిలుపునిచ్చారు.


మదనాపురంలో....

నీళ్ల, నిర్వాసితుల కోసం అఖిల పక్షం ఆధ్వర్యలో సోమవారం మహాధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు నీటిని డిండి ప్రాజెక్టు పేరిట అక్రమంగా తరలించేప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. కేసీఆర్ ఉత్తర తెలంగాణకే ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తూ దక్షిణ తెలంగాణను ఏడారిలా మారుస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, జడ్పీటీసీ పీజే బాబు, విజయేందర్‌రెడ్డి, వేమన్న, మహేష్, ఆవుల రాఘవేంద్ర, రాజన్న పాల్గొన్నారు.

పెద్దమందడిలో....

డిండి ప్రాజెక్టు నీటిని వరంగల్‌కు తరలించేందుకు ప్రయత్నాన్ని మానుకోవాలని శంకర్ ప్రసాద్ అన్నారు. సోమవారం వనపర్తి నియోజకవర్గ కేంద్రంలో నీళ్ల నిర్వాసితుల కోసం చేపట్టే ధర్నా కార్యక్రమంను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సత్యారెడ్డి, రాగివేణు, తిరుపతయ్య, వెంకట్‌స్వామి, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్‌రెడ్డి, సర్పంచు శ్రీను, రాధ కృష్ణ, లోకేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



పరమేశ్వరి: ఫిదా
భవాని : జయదేవ్
శ్రీదేవి : మాయమాల్

ఆత్మకూర్

హైటెక్: ఫిదా

కొత్తకోటలో కూరగాయల ధరలు

కిలోకు.. రూ.లలో..



టమాట	60	వంకాయ	40
కాకరకాయ	60	పచ్చిమిర్చి	80
ఆలుగడ్డ	30	ఉల్లిగడ్డ	16
క్యారెట్	80	బెండకాయ	40
బీన్స్	80	క్యాబేజి	40
బీట్‌రూట్	60	దొండకాయ	40
చెవులకాయ	50	బీరకాయ	60

అమరచింత మండలాధికారులు

తహసీల్దార్	9100904732
ఎస్సై	9912446156
ఎంపీడీవో	8008901028
సీఐ	9440795737
ఏపీఎం	8790990585
ఏపీవో	7095504777
పీఆర్ ఏఈ	9966965774
మైనర్ ఇరిగేషన్	7093604068
ఐసీడీఎస్	9493449704
వెటర్నరీ	9989127376
ఎంఈవో	7702775335
అగ్రికల్చర్ ఏఈవో	8008383486

పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

● సీఐ సోమ్‌నారాయణ సింగ్



మాట్లాడుతున్న సోమ్‌నారాయణ సింగ్

కొత్తకోట: అన్నిమతాల ప్రజలు పండుగలను సోదర భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని కొత్తకోట ఇన్‌స్పెక్టర్ సోమ్‌నారయణ సింగ్ చెప్పారు. ఆదివారం పోలీస్ స్టేషన్‌లో అన్ని రాజకీయ నాయకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఓ మతం వారు ప్రార్థనలు చేసుకుంటే మరొకమతం వారు ఇబ్బందులు కల్గించే పనులు చేపట్టరాదని చెప్పారు. వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనాలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. రాత్రి పది తర్వాత మైకులు, డీజే పాటులు బందు చేయాలన్నారు. కార్యక్రమానికి స్థానిక ఎస్సై రవికాంత్‌రావు అధ్యక్షత వహించగా ఎంపీపీ గుంత మౌనిక, సింగల్ విండో చైర్మన్ గిన్నె శ్రీనువాస్ రెడ్డి, సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సర్పంచు చెన్నకేశవరెడ్డి, ఎంపీటీసీ బాబురెడ్డి, సంజీవులు, నాగన్న సాగర్, సత్యం యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్:

గణేష్ ఉత్సవాలు, బక్రీదు, దసరా పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై సీహెచ్ రాజు తెలిపారు. సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల వద్ద సభ్యులు విధిగా ఉండాలన్నారు. మీసేవలో అనుమతులు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. నిమజ్జన తేది, వివరాలు తదితర వాటిని ముందుగానే తమకు తెలపాలని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలీసుల ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



పంచాయతీ కార్యాలయంలో
మొక్కలు నాటుతున్న పోలీసులు

అమరచింత: మండల పరిధిలోని కొంకన్‌వానిపల్లి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం, ఆంజనేయస్వామి ఆవరణలో అమరచింత పోలీసులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు రామకృష్ణ, జయప్రకాష్‌లు మాట్లాడారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా నిమ్మ దానిమ్మ, బొప్పాయి, జామ వంటి మూడు వేల రకాల మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచు జ్ఞానేశ్వర్‌రెడ్డి, వార్డు మెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ఉన్నారు.

విద్యుదాఘాతంతో గొర్రె పొటేలు మృతి

